672) శంకరాభరణం

ప॥ ఇతరము లేదిక నెంచి చూచితే । బ్రతివచ్చు నితడు ప్రత్యక్షమై ॥

చ॥ సకలలోకములు చర్చించి వెదకిన । వొకడేపో పురుషోత్తముడు ।
ప్రకటము బహురూపములయి నాతడు । అకుటిలమహిమలయనంతుడే ॥

చ॥ పర్వినజివుల భావించిచూచిన । సర్వాంతరాత్ముడు సర్వేశుడే ।
వుర్విని వెలుపల నుండినయాతడు । నిర్వహించిన నీనీరజాక్షుడే ॥

చ॥ చన్నకాలమున నున్నకాలమున । నున్నవాడు యీవుపేంద్రుడే ।
కన్నులెదుట నిక గలకాలంబును । అన్నిటా శ్రీవేంకటాధీశుడే ॥